పోలింగ్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు: సీపీ

వినాయక్‌నగర్, మే 14: నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడానికి సహకరించి ప్రజలకు సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పౌరులు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.

నేడు ఆర్మూర్ మండల సర్వసభ్య సమావేశం

ఆర్మూర్‌టౌన్, మే14: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు (బుధవారం) సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాయిరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పస్క నర్సయ్య అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్న సమావేశానికి అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

రేపు కోటగిరి మండలంలో

కోటగిరి, మే 14: కోటగిరి మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 16న ఎంపీపీ వల్లపల్లి సునీతా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మనోహర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశపు మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు.

మైనారిటీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి, మే 14: మండలకేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ ముబీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ, బైపీసీ (ఇంగ్లిష్ మీడియం) కోర్సుల్లో మైనారిటీలకు 60 సీట్లు, బీసీలకు 10, ఎస్సీలకు నాలుగు, ఎస్టీలకు నాలుగు, ఓసీలకు రెండు సీట్ల చొప్పున అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9154365020 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

మిషన్ కాకతీయతో చెరువుకు జీవం

వేసవిలోనూ కనుచూపు మేర నీటితో కళకళలాడుతున్న కేశాపూర్ ఊరచెరువు

- ఉమ్మడి రాష్ట్రంలో ఆనవాళ్లు కోల్పోయిన కేశాపూర్ చెరువు
- కేసీఆర్ పాలనలో పూర్వవైభవం

కేశాపూర్ ఊరచెరువు

సారంగాపూర్, మే 14: ఉమ్మడి రాష్ట్రంలో ఆనవాళ్లు కోల్పోయిన చెరువు నేడు నిండుగా నీటితో కళకళలాడుతున్నది. కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథ కారణంగా జీవం పోసుకొని అన్నదాతను కూడా బతికించింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని కేశాపూర్ ఊర చెరువు ఏటా వరదనీటితో ఎగువ నుంచి కొట్టుకుని వచ్చిన మట్టి, ఇసుకతో నిండిపోయి మైదానంగా మారే దుస్థితికి చేరింది. చెరువులో నీరు నిల్వ సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయి ఆయకట్టు భూములు బీడు ఉంచాల్సి వచ్చింది. తూము గేటు తుప్పు పట్టి.. ఉన్న కొద్దిపాటి నీరు కూడా వృథాగా బయటికి పోయేవి. దీంతో ఎండాకాలంలో చుక్కనీరు లేక మైదానాన్ని తలపించేది. చెరువు దుస్థితిని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు ఎన్నిసార్లు విన్నవించినా అప్పటి పాలకులు ఏనాడూ పంటించుకోలేదు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాక, అప్పటి సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. ఇందులో భాగంగా సాగునీటిపై దృష్టి పెట్టారు. చెరువుల పునరుద్ధరణకు మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. దీంతో పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయే స్థితిలో ఉన్న కేశాపూర్ చెరువు మళ్లీ జలకళ సంతరించుకున్నది. ఈ పథకం కింద మంజూరైన నిధులతో చెరువులో పూడికను తీశారు. కట్ట ఎత్తును పెంచి పునరుద్ధరించారు. ఫలితంగా నీరు నిల్వ సామర్థ్యం ఘననీయంగా పెరిగింది. తుప్పు పట్టి శిథిలావస్థకు చేరిన తూమును కొత్తగా నిర్మించారు. చివరి ఆయకట్టు పొలాలకు సైతం సాగునీరు అందేలా మట్టి కాలువకు సీసీ లైనింగ్ నిర్మించారు. దీంతో రైతులకు ఊపిరి వచ్చింది. భూములు మళ్లీ సస్యశ్యామలం అయ్యాయి. మిషన్ భగీరథ కారణంగా నేడు సాగునీటి రంది లేకుండా సంతోషంగా పుట్ల కొద్దీ వడ్లు పండిస్తున్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయి ఎండలు దంచికొట్టినా కేశాపూర్ చెరువు నిండుగా నీటితో కళకళలాడుతుండడం గమనార్హం.

పుష్కలంగా నీళ్లున్నాయి..

పూర్తిగా ఎండిపోయిన మా ఊరచెరువుకు కేసీఆర్ సర్కారు జీవం పోసింది. రైతులనూ బతికించింది. బీఆర్ఎస్ ప్రభుతం అమలు చేసిన మిషన్ కాకతీయ పథకంతో పూర్వ వైభవం వచ్చింది. ఆయకట్టు కింద ఉన్న 240 ఎకరాల్లో రెండు పంటలు పండించుకునే అవకాశం కలిగింది. గ్రౌండ్ వాటర్ కూడా పెరిగింది. చేప పిల్లల పెంపకంతో మత్స్యకార్మికుల కుటుంబాలకు ఉపాధి లభిస్తున్నది. ప్రస్తుతం ఎండలు పెరిగినా మా ఊరి చెరువులో పుష్కలంగా నీళ్లున్నాయి.

-మల్లె వనితా సుభాష్, తాజా మాజీ సర్పంచ్, కేశాపూర్

హెలీప్యాడ్ @ కార్ పార్కింగ్

కలెక్టరేట్ వద్ద అస్తవ్యస్తంగా పార్కింగ్ వ్యవస్థ

నిజామాబాద్ నూతన కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ప్రస్తుతం కార్ పార్కింగ్‌గా మారిపోయింది. ప్రముఖుల రాక కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన హెలీప్యాడ్ అధికారుల నిర్లక్ష్యంతో ధ్వంసమవుతున్నది. హెలీప్యాడ్ స్థలం ఖాళీగా కనిపిస్తుండడంతో ఉద్యోగుల తోపాటు వివిధ పనులపై కలెక్టరేట్‌కు వచ్చేవారు తమ కార్లు, ద్విచక్ర వాహనాలను అక్కడే పార్క్ చేస్తున్నారు. అక్కడ విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది సైతం పట్టించుకోకపోవడం గమనార్హం.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

మామిడిపల్లిలో మద్యం సీజ్

ఆర్మూర్‌టౌన్, మే14: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో సోమవారం రాత్రి అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఒకరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్టీవెన్‌సన్ మంగళవారం తెలిపారు. అతడి వద్ద నుంచి 5.22 లీటర్ల మద్యం, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్ చోరీ

నందిపేట్, మే 14 : మండలంలోని చౌడమ్మ కొండూర్ ఎత్తిపోతల పథకం గోదావరి నది ఒడ్డున ఉన్న మొదటి స్టేజీ పంపుహౌస్ ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్‌ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఎత్తిపోతల పథకం పంపుహౌస్ షట్టర్ తాళం పగులగొట్టి పంపుహౌస్‌లోకి చొరబడ్డారు. అలాగే బయట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని రాగి కాయిల్స్‌ను అపహరించారు. ఈ మేరకు ఎత్తిపోతల పథకం పాలకవర్గం పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

ఘనంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణం

పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ్ పెద్దలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా కల్యాణోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. సమాజ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

-ఆర్మూర్ టౌన్, మే14

వేసవి శిబిరానికి రేపు క్రీడాకారుల ఎంపిక

ముప్కాల్, మే 14 : మండల కేంద్రంలోని చైతన్య నెహ్రూ యవజన సంఘం క్రీడా మైదానంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో అండర్-16, అండర్-20 బాలురకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంద్యాల లింగయ్య, గంగాధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు వేసవి శిబిరంలో భాగంగా ఈ నెల 18 నుంచి జూన్ ఒకటి వరకు కబడ్డీ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో క్రీడాకారులకు ఉచిత భోజనం, గృహ వసతి కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9989814410 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు

ధర్పల్లి, మే 14 : మండలంలో ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ధర్పల్లి, దుబ్బాక, దమ్మన్నపేట్ రోడ్డులో స్తంభాలు విరిగి పడడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు. అయితే, ఇంకా కొన్ని చోట్ల స్తంభాలు, చెట్లు రోడ్లపై అలాగే పడి ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వాడి గ్రామానికి వెళ్లే రోడ్డుపై నేలకొరిగిన చెట్టు

దుబ్బాక రోడ్డుపై పడిపోయిన విద్యుత్ స్తంభం

బీజేపీ ఉనికి కోల్పోయింది

మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

కంఠేశ్వర్, మే14: దేశమంతటా బీజేపీ ఉనికి కోల్పోయిందని, తెలంగాణలో డబుల్ డిజిట్ ఎలా సాధిస్తుందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూసినా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయని, తాను లక్ష మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో ఓటింగ్ జరిగిందన్నారు.

అంతర్రాష్ట్ర చెక్ పోస్టు ఎత్తివేత

రెంజల్, మే 14 : మండలంలోని కందకుర్తి సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్టును పోలీసులు మంగళవారం ఎత్తివేశారు. ఎన్నికల నేపథ్యంలో గత నెల కందకుర్తి సరిహద్దులో నాలుగు శాఖల సమన్వయంతో తనిఖీలు చేపట్టేందుకు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. సోమవారం పోలింగ్ ముగియడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెంజల్ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఎత్తివేశారు.

23 నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు

బోధన్, మే 14: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 23 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆగమ పండితులు శ్రీమాన్ గోవర్ధన రాఘవాచార్యుల నేతృత్వంలో, భక్తులు, దాతల సహకారంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రతపై దృష్టి సారించాలి

ఏర్గట్ల, మే 14 : మండలంలోని అన్ని గ్రామాల్లో పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీవో శివచరణ్ సూచించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా బోరు మోటర్లు పని చేయకపోతే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Laxmi Jagadam W/o Srinivas,** Aged 37 Yrs, Occ:Business, R/o H.No.1-71/1, B.C.General Colony, Mallaram (V) , Nizamabad (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.3 being Part of land comprised in Sy No.684 admeasuring 160.22 Sq.Yds or 133.95 Sq.Mtrs situated at Mallaram Village shivar of Nizamabad Rural Mandal, Nizamabad district, within the limits of Gram Panchayat Mallaram, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd. Sale Deed No.5407/2018 Dtd.26.06.2018 SRO Nizamabad rural]

Bounded by : North :: 20' -0' wide Road, **South ::** Land of Neighbours, **East ::** Plot No.4, **West ::** Plot No.2

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

'అల్లకొండ' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రైతు, ఉద్యమ నేత రాంరెడ్డి

ముప్కాల్, మే 14 : బాల్కొండ మండల కేంద్రానికి చెందిన రచయిత బ్రమ్మరౌత్ నర్సింగ్ రావు 'అల్లకొండ ఊరు ఉద్భవం- ఐదు ఆలయాలకు ప్రసిద్ధి' అనే పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో రైతు, ఉద్యమ నేత బుల్లెట్ రాంరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. బాల్కొండ గ్రామాన్ని ఒకప్పుడు అల్లకొండగా పిలిచేవారని, ఆనాటి చరిత్రను ప్రస్తుత సమాజానికి తెలిసే విధంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయన్నారు.

నారసింహుడికి చంద్రవాహన సేవ

భీమ్‌గల్, మే 14 : పట్టణంలోని పురాతన గ్రామాలయంలో శ్రీ లక్ష్మీ నృసింహుని జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజైన మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాలను చంద్రవాహనంపై ఊరేగించారు. ఉదయం స్వామివారి ఆలయంలో దీపారాధన, స్వస్తి పుణ్యాహవాచనం మాతృక, మంటప దేవతాస్థాపన నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన చంద్రవాహనంపై శ్రీలక్ష్మీ నృసింహుల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగించారు. నంబి లింబాద్రి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించగా..వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Balekar Kishan S/o B. Makkaji,** Age 50 Yrs, Occ: Business, R/o H.No. 7-6, Dichpally (RS), Nadipally (V) Dichpally (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Part of Open Place, bearing Part of GP No. 7-25 (Old), 7-25/2 (New) (Assessment No.4508) admeasuring total area 125.01 Sq.Yds or 104.52 Sq.Mtrs situated at Dichpally (RS), H/o Nadipally Village Shivar, Mandal Dichpally, Dist Nizamabad, within the limits of Gram Panchayat of Nadipally Village, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject Matter of the Regd.Partition Deed Doct No.5819/2019 Dtd.17.05.2019 SRO Nizamabad Rural].

As Bounded by North :: Open place of M.Shankar **South ::** 30'-0" wide G.P Road **East ::** House of MD.Aijaz **West ::** Part of Open place Schedule – B allotted to the Second Party of Sri Balekar Shankar

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

గ్రామాల్లో ముగిసిన ఎన్నికల సందడి..

మోర్తాడ్, మే 14: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నిన్నటి వరకు సందడిగా ఉన్న గ్రామాలు పోలింగ్ ముగియడంతో ఒక్కసారిగా ప్రశాంతంగా మారాయి. నెల రోజులుగా గ్రామాలకు వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకుల తాకిడి పెరిగింది. ప్రతిరోజూ ప్రచారానికి రావడం, వివిధ పార్టీలకు చెందిన ప్రచార వాహనాలు తిరగడం, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వచ్చి తమ పార్టీకి ఓటువేయాలని కోరడం ఇలా గ్రామాల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. ఎక్కడ నలుగురు కలిసినా పార్టీల గురించి ముచ్చట్లు.. ఎవరికి ఓటు వేస్తే బాగుంటుంది.. వాళ్లేం చేసిండ్రని ఓటు వేస్తామని వాదనలు కొనసాగేవి. ముఖ్యంగా హోటళ్లు, కూడళ్లు, ఇండ్లలో బీడీలు చుట్టే మహిళల మధ్య నెల రోజుల పాటు ఇవే ముచ్చట్లు కొనసాగేవి. సోమవారం పోలింగ్ ముగియడంతో ఒక్కసారి ఎన్నికల సందడంతా మాయ మవడంతో గ్రామాలు ప్రశాంతంగా మారాయి.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

వర్ని, మే 14: మండలంలో వడ్డేపల్లి హనుమాన్ ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారం పిట్ల కృష్ణ మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు కొనసాగాయి. అనంతరం ఆయన ప్రవచనాలు బోధించారు. వేడుకలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వినోద్, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో ముగిసిన వేడుకలు

డిచ్‌పల్లి, మే 14 : మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న ద్వాదశ వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిశాయని ఆలయ ధర్మకర్త రావుల బ్రహ్మానందం తెలిపారు. చివరి రోజు స్వామి వారి కల్యాణ వేడుక, మహా కుంబాభిషేక తదితర కార్యక్రమాలను హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరిపించారు. కార్యక్రమంలో అలయ కమిటీ ప్రతినిధులు కోసరాజు నాగార్జున, నాయుడు ఆంజనేయులు, రవిబాబు, పెడవలి నాగేశ్వర్‌రావు, జంపాని లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **GOLLA SURESH (Old Name) S/o. ALUKA RAJANNA,** H.No.5-53, (Vil) Sirnapally, Mdl: Indalwai, Dist. Nizamabad 503164. Changed my Surname As **ALUKA SURESH** (New Name)

RECRUITMENT

★**Pen, Pencil Company, Educated,** Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253

NT-3277

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోరబడింది పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.